# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

ఆదివారం 15 06 2025

సంపుటి 1 సంచిక 47

UDYAM / TS-09-0148996



AURA
– THE SCHOOL –
NURSERY TO V CLASS E/M
Recognized By The Government Of Telangana (Reg No: 307/A1/2025)
Suryavamshi Gardens, Laxma Reddy Palem, Abdullapurmet(m), R.R (Dist), T.S-501505.
ADMISSION OPEN
9160980670 / 76




## నాగోల్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలి

నాగోల్ డివిజన్ పరిధి లోని శ్రీ సాయి నగర్ లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. శనివారం శ్రీ సాయినగర్ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో నాగోల్ డివిజన్‌లోని వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను వివరించారు.

2




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇంకా రాణించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సఖీ బజార్ ఎగ్జిబిషన్ ను శనివారం ఆయన ప్రారంభించారు. సఖీ బజార్ ఆర్గనైజర్ శ్రీగిరి తరుణి వెంకట్ మాధవరెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

2



## మహిళలకు అండగా సఖి కేంద్రం: పి. భవాని

మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సఖి కేంద్రాల ద్వారా బాధిత స్త్రీలకు అండగా నిలుస్తుందని సూర్యాపేట సఖి కేంద్రం కేస్ వర్కర్ పి. భవాని తెలిపారు సూర్యాపేట మండల పరిధిలోని శనివారం ఎండ్లపల్లి , రామారం, రత్నపురం, ఉపాధి హామీ కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

2

# సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి



**స్థానిక సంస్థల తర్వాతే మండల కాంగ్రెస్ పార్టీ**

- 2017 నుంచి సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి
- పదవుల్లో సామాజిక న్యాయం పాటించాం
- తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర తరువాతే పదవుల పంపకంపై ముందుడగు వేసింది. తొలుత ఆశావాహులైన కొందరు నేతలకు నామినేటెట్పోస్టులను పార్టీ కట్టబెట్టింది. కొద్దిరోజుల కిందటే పీసీసీ కార్యవర్గాన్ని అధినాయకత్వం ప్రకటిచింది. కొత్తగా మంత్రివర్గ విస్తరణ చేపట్టి ముగ్గురికి క్యాబినెట్‌లో అవకాశం కల్పించింది. తాజాగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి సారించారు. దీంతోనే శుక్రవారం గాంధీ భవన్‌లో డీసీసీ అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయి సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో జూమ్ మీటింగ్నిర్వహించారు.

దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్డీసీసీ అధ్యక్షులు, పరిశీలకుల ద్వారా పలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామ పంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి




నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోందన్న విషయాన్ని మీనాక్షి దృష్టికి తెచ్చారు.

**స్థానిక సంస్థల తర్వాతే మండల కాంగ్రెస్ పార్టీ**

అయితే, గ్రామాల్లో పార్టీ పదవులపైనే ఆశలు పెట్టుకున్న నేతలు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం అవుతున్నారు. ఇలాంటి తరుణంలో మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వ నియమకాలు చేపడితే ఎలా ఉండనుందని మీనాక్షి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను అడిగినట్టు తెలిసింది.

..మిగతా 2వ పేజీలో →

# ఎయిర్ ఇండియా ఘటనపై రంగంలోకి ఉన్నత స్థాయి కమిటీ



**దశ , గాంధీనగర్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ఏఐ171 విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు భారత ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన అతిపెద్ద విమాన ప్రమాదాల్లో ఒకటిగా నిలిచిన ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులు, మూల కారణాలను వెలికితీయడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ)కు చెందిన సీనియర్ అధికారులతో పాటు ఇతర సంబంధిత ఏజెన్సీల ప్రతినిధులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ప్రమాద కారణాలను నిగ్గు తేల్చేందుకు వీరు అంతర్జాతీయ సంస్థల నిపుణులతో కలిసి పనిచేయనున్నారు. ఈ ఉన్నతస్థాయి కమిటీ రాబోయే కొద్ది వారాల్లో ప్రాథమిక వాస్తవ నివేదికను సమర్పించే అవకాశం ఉంది. ఈ దర్యాప్తు ద్వారా వెలుగులోకి వచ్చే అంశాలు భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా నిరోధించడానికి దోహదపడతాయి.కాగా, దర్యాప్తు బృందాలు ఇప్పటికే విమానానికి చెందిన రెండు బ్లాక్ బాక్స్‌లను (ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్ పిట్ వాయిస్ రికార్డర్) స్వాధీనం చేసుకున్నాయి. వీటిలో ఒకటి స్వల్పంగా దెబ్బతిన్నప్పటికీ, దాని నుంచి సమాచారాన్ని సేకరించవచ్చని నిపుణులు చెబుతున్నారు. విమానం కూలిపోవడానికి ముందు జరిగిన సంఘటనల క్రమాన్ని అర్థం చేసుకోవడంలో ఈ ఫ్లైట్ రికార్డర్ల నుంచి లభించే సమాచారం అత్యంత కీలకమని భావిస్తున్నారు. సాంకేతిక లోపం, విమానం రెక్కల ఫ్లాప్ సెట్టింగ్‌లు లేదా డేటా ఇన్‌పుట్‌లో పొరపాట్లు, వాతావరణ పరిస్థితుల ప్రభావం వంటి అనేక కోణాల్లో దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు.ఇక, ఈ దర్యాప్తు ప్రక్రియలో అంతర్జాతీయ సహకారం కీలక పాత్ర పోషిస్తోంది. అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) నిపుణులు ఇప్పటికే భారత అధికారులతో కలిసి ఆధారాలను పరిశీలించేందుకు సిద్ధమయ్యారు. అలాగే అంతర్జాతీయ విమానయాన నిబంధనల ప్రకారం, కెనడాకు చెందిన ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (టీఎస్‌బీ) కూడా ఒక నిపుణుడిని ఈ దర్యాప్తు పురోగతిని పర్యవేక్షించేందుకు నియమించింది.

# లై డిటెక్టర్ టెస్ట్ చేయించుకుందాం రండి

- *ఫార్ములా ఈ రేసు కేసులో తనకు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్*



**దశ, హైదరాబాద్:** ఫార్ములా ఈ రేసు కేసులో తనకు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడన్నారు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని ప్రకటించారు. పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్ లో ఉందిఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి గారి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా అని ప్రశ్నించారు. లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా రేవంత్ రెడ్డి అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా సూటిగా ప్రశ్నిస్తున్నానన్నారు.

# ఎమ్మెల్యేపై స్థానికుల దాడి

- *భారీ వర్షా లు కురుస్తున్నాయని నాలా పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు చేదు అనుభవం*

**దశ, హైదరాబాద్:** భారీ వర్షాలు కురుస్తున్నాయని నాలా పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు చేదు అనుభవం ఎదురైంది. నాలా వద్దకు వెళ్లిన ఎంఐఎం ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు తిరగబడ్డారు. నాలా సమస్యను పరిష్కరించాలని ముందు కోరిన స్థానికులు, ఆపై నిలదీసి దాడికి పాల్పడ్డారు. యాకుత్‌పుర పరిధిలో నాలా సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని యాకుత్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. వానాకాలం వచ్చినా కూడా నాలా పనులు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. ఆయన అనుచరులు స్థానికులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారి మధ్య వాగ్వాదం గొడవకు దారితీసింది. ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు దాడి చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను ఓ వ్యక్తి తోయడంతో అది గొడవకు దారి తీసి, ఎమ్మెల్యే వర్గం వర్సెస్ ప్రజలుగా పరస్పరం దాడి చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

# బలవంతంగా అప్పు వసూలు చేస్తే ఐదేళ్లు జైలు శిక్ష

- *శాసనభలో బిల్లు ప్రవేశపెట్టిన తమిళనాడు ప్రభుత్వం, ఆమోదించిన గవర్నర్*



**దశ, హైదరాబాద్:** ప్రజల వద్ద కొన్ని రుణసంస్థలు బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నాయని, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నాయని ఇలాంటి సంఘటనలు ఆపడానికే ఈ బిల్లు ప్రవేశ పెట్టామని తెలిపిన తమిళనాడు ప్రభుత్వం ఇకపై ప్రజల వద్ద బలవంతంగా రుణాలు వసూలు చేసినా, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసినా ఐదేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరించిన తమిళనాడు ప్రభుత్వం రుణసంస్థల ఒత్తిడితో ఎవరైనా బలవన్మరణానికి పాల్పడితే, ఆ సంస్థ నిర్వాహకులకు బెయిల్ రాకుండా జైలు శిక్ష అమలు చేసే విధంగా ఈ బిల్లును రూపొందించామని పేర్కొన్నారు.

# 16న ఇంటర్ రిజల్ట్స్

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 29వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సారి ఏకంగా 4.2 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరుకావడంతో ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇంటర్ పరీక్షల్లో తప్పిన కొందరు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైతే.. మరికొందరేమో మార్కులను పెంచుకునేందుకు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాశారు. దీంతో ఇంటర్ సప్లిమెంటరీలో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది.ఇప్పటికే ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఇక ఫలితాలు కూడా త్వరలోనే వెల్లడికానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల ఫలితాలకు సంబంధించి ప్రకటన జారీ చేసింది. ఇంటర్ బోర్డు తాజా ప్రకటన మేరకు జూన్ 16న సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కానున్నాయి. సోమవారం (జూన్ 16) మధ్యాహ్నం ఫలితాలను విడుదల చేయాలని నిర్ణయించినట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

- *విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్*



**దశ, హైద్రాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, కాల పరిమితి ముగిసి 18 నెలలు దాటిన ఎన్నికల నిర్వహించకపోవడం ప్రజాస్వామ్యాన్ని తొక్కి వేయడమేనని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రూ.15,000 ఎకరాకు ఇచ్చేమన్నారు. నిజానికి ఎంత ఇచ్చారు? సగానికి సగం కూడా కాదు. సగటు రైతుకు రూ.5,000 మాత్రమే రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులుంటే కేవలం 134 లక్షల వందికి మాత్రమే నామమాత్రంగా అమలు చేశారు. మిగిలిన రైతులేం కావాలి? లబ్ధిదారుల లిస్ట్ లేదు. ఎందుకు వంచించారు అని ప్రశ్నించారు . గ్రామా సభలు నిర్వహించి ప్రత్యేకంగా కౌలురైతులను గుర్తించి రైతు భరోసా ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారు. ఇప్పటివరకు ఎంతమంది కౌలురైతులను గుర్తించారన్నారు. .రాజీవ్ యువ వికాసం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు.. ఇవన్నీ అన్ని ప్రకటనల వరకే. ఒక్క పథకానికి కూడా స్పష్టంగా అమలు చేయలే. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే అన్ని పథకాలు ఇస్తామని కలం వెళ్లదీస్తున్నారని అన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..
02
ఆదివారం
15-6-2025
WWW.
DASHANEWS
.COM

## చరిత్రలో ఈ రోజు/జూన్ 15

1884: బ్రిటీష్ వ్యతిరేక బెంగాలీ భారతీయ విప్లవాత్మక, అంతర్జాతీయ విద్వాంసుడు తారక్ నాథ్ దాస్ జననం (మ.1958)
1890: భారత స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయవాది, బహుభాషా కోవిదుడు ఈద్పుగంటి రాఘవేంద్రరావు జననం (మ.1942)
1916: ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత హెర్బర్ట్ సైమన్ జననం (మ.2001)
1924: వయొలిన్ విద్వాంసుడు ద్వారం భావనారాయణ రావు జననం (మ.2000)
1937: భారతీయ సామాజిక కార్యకర్త అన్నా హజారే జననం.(చిత్రంలో)
1950: ప్రపంచ ఉక్కు రాజు లక్ష్మి నారాయణ్ మిత్తల్ జననం
1958: దక్షిణాది సినిమా నటి జయమాలిని జననం
1980: తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు చక్రి జననం (మ.2014)
1983: తెలుగు జాతి గర్వించే మహాకవి శ్రీశ్రీ మరణం (జ.1910)



## వివక్ష-- అంటరానితనం అసాధ్యమా?

వివక్ష, అంటరానితనం
ఏ దేశమైన,ఏ సమాజములోనైనా
మాటలలో లేదనిపిస్తుంది
చేతలలో కొద్దో, గొప్పో
కనబడుతుంది

డబ్బు ఉన్నోళ్లు, లేనోళ్లు
అధికారం అనుభవించే వారు
ఉన్నత, పీడిత వర్గాలు
స్థానికులు, వలసదారుల మధ్య

కుల అంతరాలు
మత విశ్వాసలు
ప్రాంతీయ విభేదాలతోన
స్పష్టంగా తెలిసిపోతుంది

కులాల కుమ్ములాట
మతాల మధ్య ఘర్షణ
వివక్షతో వెంటాడుతాయి
అంటరానితనాన్ని చూపెడతాయి

పరిచయముతో పలకరిస్తారు
ఫంక్షన్లకు ఆహ్వానిస్తారు
మొక్కుబడిగా దగ్గరకు వస్తారు
ఒక్కొక్కసారి పట్టించుకోకుండా
పక్కకు పోతారు

వివక్ష, అంటరానితనం
పోవాలంటే,
కులనిర్మూలన జరగాలి,
మత విశ్వాసాన్ని గౌరవిస్తూనే,
మూఢనమ్మకంగా చూడకుండా
ఉండాలి

అభివృద్ధిని అందరి
భాగస్వామ్యంతో చేపట్టాలి
హక్కులను సమానంగా ఇవ్వాలి
వివక్ష, అంటరానితనం లేని
వ్యవస్థను రూపొందించుకోవాలి

అవసరమున్న చట్టాలలో
మార్పు చేసి
అందరిలో అవగాహన కలిపించి
భవిష్యత్ తరాలకు, మంచి
సమాజనిర్మాణం కొరకు
కృషి చేయాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది



❖ లిటిల్ ఛాంపర్స్ ప్రీస్కూల్ ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**దశ, హయత్ నగర్:** ప్రతి ఒక్కరు విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్య వల్ల కలిగే లాభాలను ఆయా సందర్భాల్లో చిన్నారులకు వివరించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు భూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం హయత్ నగర్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ లో లిటిల్ చాంపర్స్ ప్రీస్కూల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటువంటి స్కూల్స్ లు సదరు సంస్థ యజమానులు మరికొన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆటపాటలతో విద్యను బోధించాలని ప్రస్తుత విద్యా విధానంలో అనేక మార్పులు వచ్చాయని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ సైతం విద్య పట్ల ముందుకు వెళుతున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి ,కొప్పుల నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, ఓబిసి గీతా సేల్ కో కన్వీనర్ బూర మల్సూర్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ బిజెపి కన్వీనర్ బంధారపు లింగస్వామి, పాఠశాల చైర్మన్ లావణ్య ,కిసాన్ సెల్ నాయకులు దండ శ్రీనివాస్ రెడ్డి, సామా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలి

❖ ఎమ్మెల్యేను కోరిన సాయినగర్ కాలనీ నాయకులు



**దశ, ఎల్బీనగర్ :** నాగోల్ డివిజన్ పరిధి లోని శ్రీ సాయి నగర్ లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. శనివారం శ్రీ సాయినగర్ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో నాగోల్ డివిజన్ లోని వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను వివరించారు. కొన్ని కాలనీల్లో డ్రైనేజ్ ఓవర్ ఫ్లో కావడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. రాత్రిపూట కొన్ని చిల్లర మూకలు గంజాయి సేవిస్తూ రోడ్డు మీద పోయేవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. లక్కీ రెస్టారెంట్ వద్ద అక్రమ పార్కింగ్ పెట్టి కాలనీలోకి రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానన్నారు. పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి కాలనీల్లో గస్తీ పెంచుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనంతుల రాజారెడ్డి, తూర్పాటి చిరంజీవి, శ్యామ్ సుందర్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి, రవీందర్ రెడ్డి, సెక్రెటరీ రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఆకుల శ్రీనివాస్ కే.గోపాల్ రావు, మాజీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, శ్రీనివాసరావు, సుధీర్ రెడ్డి, బీమిడి వెంకట్ రెడ్డి, సూర్య ప్రకాశ్, అరవింద్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, అశోక్ కుమార్, శ్రీనివాస్ రావు, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

❖ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**దశ, సూర్యాపేట :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా 13వ రోజు శనివారం సూర్యాపేట పట్టణంలోని 13వ వార్డు గాంధీ నగర్ నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరు ఆయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొకుంటే రానున్నవర్షా కాలం దృష్ట్యా వర్షపు,మురికి నీరు నిల్వ వున్నచో దోమలు పెరగడంతో పాటు సీజనల్ వ్యాధులుడెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ ఇతరత్ర వ్యాధులు ప్రబలి అనారోగ్య పాలవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వొట్టే రేణుక ,మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ,వార్డు అధికారి బానోత్ నరేష్ జవాన్ రఫీ మహిళ సంఘము సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మహిళలకు అండగా సఖి కేంద్రం: పి. భవాని



**దశ, సూర్యాపేట:** మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సఖి కేంద్రాల ద్వారా బాధిత స్త్రీలకు అండగా నిలుస్తుందని సూర్యాపేట సఖి కేంద్రం కేస్ వర్కర్ పి. భవాని తెలిపారు సూర్యాపేట మండల పరిధిలోని శనివారం ఎండ్లపల్లి , రామారం, రత్నపురం, ఉపాధి హామీ కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గృహహింస, వరకట్నం, ప్రజలు పనిచేసే చోట లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, ఆడపిల్లల అక్రమ రవాణా, ఇతరుల నుంచి సమస్యలు ఎదుర్కొనే అతివలు, బాలికలకు భరోసా కల్పిస్తున్నామని కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవసరమైన వారికి పోలీసుల సేవలు, న్యాయపరమైన సేవలు ఉచితంగా అందిస్తూ కష్టాల కడలి నుంచి ఒడ్డుకు చేరుస్తున్నామని మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ 181 కు కాల్ చేసి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ నిర్వాహకులు, కూలీలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




**దశ, ఎల్బీనగర్:** ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇంకా రాణించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని పీఎన్ఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సఖీ బజార్ ఎగ్జిబిషన్ ను శనివారం ఆయన ప్రారంభించారు. సఖీ బజార్ ఆర్గనైజర్ శ్రీగిరి తరుణి వెంకట్ మాధవరెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. మహిళలకు కావాల్సిన వాటిని ఎగ్జిబిషన్ గా ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఎగ్జిబిషన్ కి 3,000 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టంగారి మాధవరెడ్డి, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నూకల పద్మారెడ్డి, స్టేట్ సెక్రటరీ నల్లా ప్రశాంత్ రెడ్డి, శ్రీగిరి వెంకట మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన అమ్మ పేరుతో ఒక చెట్టు అనే పిలుపుమేరకు శనివారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామంలో రాష్ట్ర ఓబిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గూడెపు మధు గౌడ్ , బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ ల ఆధ్వర్యంలో రాములవారి గుడి దారిలో 150 మొక్కలు నాటారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు హాజరు కాగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొత్త అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ , జోర్క జగన్ ముదిరాజ్ , కందల బల్దేవ్ రెడ్డి , షకీల్ మీర్జా , మోడపు సత్యనారాయణ, తన్నీరు శ్రీనివాస్ రావు , అంబేద్కర్,కట్ట సాయి,బులుగురు సురేష్, చెవుల శ్రీహరి, హరిబాబు,కార్యకర్తలు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

(దశ, పెద్ద అంబర్ పేట్)

# సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి..

ఒకవేళ ఇప్పటికిప్పుడు మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వాన్ని ప్రకటిస్తే.. పదవులు దక్కని వారితో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదమే ఎక్కువ ఉన్నదని అధినాయకత్వం ఒక ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. ఎందుకంటే, పదవులు దక్కని వారు వేరేతర పార్టీలో వెళ్లిపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్పార్టీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశముందని మీనాక్షి నటరాజన్భావించినట్టు సమాచారం. దీంతోనే ఆమె మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వం ఇప్పుడు కాకుండా.. స్థానిక సంస్థల తర్వాతే చేపట్టడమే బెటర్అని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులతో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దీనికి అందరూ ఏకీభవించడంతో మండల కాంగ్రెస్పార్టీ నియమకాలు జోలికి వెళ్లవదద్దని డిసైడ్అయిందని ఆ పార్టీ వర్గీయుల సమాచారం.

### 2017 నుంచి సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి

ఇదిలాఉంటే.. 2017 సంవత్సరం నుంచి కాంగ్రెస్పార్టీల కొనసాగుతూ సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థులు జాబితా ఇవ్వాలని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను మీనాక్షి నటరాజన్కోరారు. వాస్తవానికి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను ఏర్పాటు చేసిన అధిష్టానం మండల కాంగ్రెస్పార్టీకి సంబంధించిన ఇదివరకే ఒక్కొ మండలం నుంచి నలుగురి చొప్పున పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేశారు. ప్రస్తుతానికి ఇంచార్జి మీనాక్షి నటరాజన్తీసుకున్న నిర్ణయంతో ఆయా జాబితా కాకుండా సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల పేర్లు త్వరగా పేర్లు అందజేయాలని సూచించినట్లు తెలిసింది.


### పదవుల్లో సామాజిక న్యాయం పాటించాం

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. పార్టీలోనూ ప్రభుత్వంలోనూ పదవుల పంపిణి సామాజిక న్యాయ పరంగా జరుగుతుందన్నారు.రాహుల్ గాంధీ మార్గదర్శనంలో "సమాజంలో ఎవరి వాటా వారికే" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపునిస్తూ ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, పదవులు లభిస్తాయని స్పష్టంగా పేర్కొన్నారు.

### గ్రామ స్థాయిలో పకడ్బందీగా...

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతలకు సూచించారు. మండల, జిల్లా స్థాయిల కమిటీల నిర్మాణం సకాలంలో పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పరిశీలకులు, కోఆర్డినేటర్లు నిబద్ధతతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను తెలంగాణలో విస్తృతంగా, విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇతర రాష్ట్రాలకన్నా ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత మనదేనని పేర్కొన్నారు.

# సీఎంతో కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయ కమిటీ



**దశ, ఎల్బీనగర్:** కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ కమిటీ నూతన చైర్మన్, ధర్మకర్తలు తదితరులు టీపీసీసీ ప్రచారకమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ ఆధ్వర్యంలో శనివారం జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య, ఆలయ ధర్మకర్తలు దుర్గారెడ్డి, ప్రవీణ్ గౌడ్, రవీందర్ రెడ్డి, కిరణ్, గోపాల్ రెడ్డి, నరేష్, కవిత, విష్ణువర్ధన్ రెడ్డి, పూల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, శ్రీనివాస్, ఆలయ మాజీ చైర్మన్లు ఈశ్వరమ్మ యాదవ్, నల్ల రఘుమా రెడ్డి , డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నీట్ లో తెలుగోళ్లు దుమ్ము లేపేశారు

**దశ, న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈసారి ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ నుంచి ఏకంగా 41,584 మంది విద్యార్థులు నీట్ లో అర్హత సాధించగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకోగా, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంకు, మంగరి వరుణ్ 46వ ర్యాంకు, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్ 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు.దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.